సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

ఆదివారం 02 ఫిబ్రవరి
2025 , పేజీలు 05

అదిలాబాద్ - మంచిర్యాల

సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్




## మైసమ్మ జాతర
# ఘనంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలో ఈనెల 14వ తేదీ నుండి జరిగే గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జాతర కమిటీ ప్రతినిధులతో కలిసి జాతర గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15, 16 తేదీలలో జరిగే మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణ దిశగా బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయక్ పోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు పెద్ది భార్గవ్ పటేల్, గంజి రాజన్న ఆదివాసీ నాయకులు, సాంస్కృతిక కళాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మేస్నేని రాజన్న, మనుమతుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నాల అడవిలోనే పెద్దపులి మకాం



**- పులి సంచారంతో పాటశాలకుసెలవు**
**- ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పులి**

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్:**
గత రెండు రోజులుగా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ పంచాయతీ శివారు అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న పెద్దపులి శుక్రవారం కాసిపేట మండలం పెద్దనపల్లి అటవీ ప్రాంతంలోని పెద్దమ్మ తల్లి ఆలయం వైపుకు వెళ్లిపోయింది. శనివారం ఉదయం ఆ పెద్దపులి మళ్ళీకన్నాల శివారు అటవీ ప్రాంతంలోకి తిరిగి వచ్చినట్లు పెద్దపులి అడుగులను అధికారులు గుర్తించారు. అటవికి బెల్లంపల్లిలో అటవీ ప్రాంతానికి దగ్గరలో కుంట రాములు బస్తిలో ఉన్న శ్రీ చైతన్య హైస్కూల్ కు అధికారులు సెలవు. ప్రకటించారు. దీంతో ఆపాఠశాలను మూసివేశారు. శనివారం ఉదయం వేళలో ఆ పెద్దపులి అడవి పందిని చంపుకుని తిన్నట్లు ఆనవాళ్లు ఉన్నాయని అధికారులు తెలిపారు. బెల్లంపల్లి మండలం కన్నాల అడవి ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తుండడంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎప్పుడు ఎం జరుగుతుందో నని తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కన్నాల,గాంధీనగర్,లక్ష్మీపూర్, గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

### 15 మందితో ప్రత్యేక మానిటరింగ్

బెల్లంపల్లి మండలం కన్నాల శివారు అటవి ప్రాంతంలో రెండు రోజులుగా సంతరిస్తుండడంతో బెల్లంపల్లి అటవీ రేంజ్ అధికారి పూర్ణ చందర్,డిప్యూటి రేంజ్ అధికారులు సతీష్, ప్రవీణ్ నాయక్‌ల పర్య వేక్షణలో 15 ఎనిమల్ ట్రాకింగ్ సిబ్బందితో గట్టి నిఘాను ఏర్పాటు చేసినట్లు రేంజ్ అధికారి పూర్ణ చందర్ తెలిపారు. పులి సంచరిస్తున్న ఈ అటవీ ప్రాంతంలో అక్కడక్కడ సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇక్కడ తిరుగు తున్న పెద్ద పులి ఆడనా లేక మగ పులినా అనేది తెలియదన్నారు.సీసీ కెమెరాలకు చిక్కితేనే తెలుస్తుందన్నారు.

## నేరాల నియంత్రణకే
# జైనూర్‌లో కార్డెన్ సర్చ్

**- జైనూర్ సిఐ రమేష్**



**జైనూర్ ఫిబ్రవరి 1 మేజర్ సూర్య న్యూస్**
నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్ చేపడుతున్నామని జైనూర్ సీఐ రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు



శనివారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్‌రావు అదేశాల మేరకు జైనూర్ మండల కేంద్రంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సిఐ రమేష్ మాట్లాడుతూ. జైనూర్ మండల కేంద్రంలోని పలు కాలనిల్లోని ఇంటింటికి తనిఖీలు చేపట్టగా, సరైన ధ్రువపత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, నేరాల నియంత్రణకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్డెన్ సెర్చ్‌లో జిల్లాలోని ఇద్దరు సీఐలు,6 మంది ఎస్సైలతోపాటు 67 మంది సిబ్బందితో తనిఖీలు చేశామన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు
# అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి


**-ఫిబ్రవరి 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న జిల్లాలలో పటిష్ట చర్యలు చేపట్టాలి - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి**




**నిర్మల్ ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచివీడియోకాన్ఫరెన్స్‌సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న జిల్లాలలో పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఈనెల మూడవ తేదీ నుంచి నోటిఫికేషన్ అమలులోకి వస్తుందని తెలిపారు. 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ,11న నామినేషన్ల పరిశీలన,13వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 27న ఉదయం 8గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని.ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ( మిగితా2లో )

# శాసన మండలి ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
శాసనమండలి ఎన్నికలను అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎం.ఎల్. సి . ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ కరీంనగర్ - నిజామాబాద్ - మెదక్ - ఆదిలాబాద్ పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుల స్థానానికి, నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, ఈ ఎన్నికల కార్యచరణ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవలసిన చర్యల పై నివేదిక అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఈ నెల 3న విడుదల చేయడం జరుగుతుందని, 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13 లోపు ఉపసంహరణ, 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని, 8వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ( మిగితా...2లో )

సూర్య



# శాసన మండలి ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7వ తేదీ లోపు పరిష్కరించాలని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి. కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రకటనలు/ ప్రసారాలను పరిశీలించాలని తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని,పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అవసరమైన వసతులు కల్పించాలని,ఈ నెల 27న ఉదయం 8 గం.ల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలకు లోబడి జారీ చేయాలని అన్నారు.ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని, బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, జంబో బ్యాలెట్, సాధారణ బ్యాలెట్ బాక్సులను సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని, పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించవచ్చని,ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ధ్రువపత్రాలు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. అకౌంటింగ్, ఎం.సి.సి. బృందాలు, ఫ్లైయింగ్, స్క్వాడ్, వీ.ఎస్.టి,వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు.నామినేషన్ ప్రక్రియలో కరీంనగర్ - అదిలాబాద్ - మెదక్ - నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో, నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్‌లో స్వీకరించడం జరుగుతుందని, తదనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ శాసన మండలి సభ్యుల ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

**-రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలాన్నారు.అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







## భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు అవగాహన కల్పన

**నిర్మల్ ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ సోఫినగర్ కేజీబీవిలో శనివారం విద్యార్థులకు బాల్య వివాహాలు, గుడ్ టచ్- బ్యాడ్ టచ్, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.భేటీ బచావో భేటీ పడావో





కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 45 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలశక్తి కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు 100,1098,181,1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా అన్ని అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపిఓ మురళి, జిసిడిఓ సలోమి కరుణ ,కేజీబీవీ ఎస్ఓ సుజాత, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, మౌనికలు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి - ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరన - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

ఆసిఫాబాద్ ప్రతినిధి,2జనవరి సూర్య మేజర్ న్యూస్




శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అదనపు కలెక్టర్లు దీపక్ తివారి , డేవిడ్ కాగజ్నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాబ్ రజస్వ మండల అధికారి లోకేష్ రావుతో కలిసి కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో లిరాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,లి ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు,48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటినీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి





అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ , జిల్లాలో ఓటర్ల సంఖ్య 6513 మంది ఉండగా 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రాడియేట్ టీచర్స్ జిల్లాలో పట్ట భద్రులకు సంబంధించి ఉపాధ్యాయులకు సంబంధించి ప్రస్తుతం అధికారుల పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటర్ నమోదు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిశీలించి సకాలంలో డిస్పోస్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధి పొందేలా ప్రత్యామ్నాయ,వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల,ఫిబ్రవరి01,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో రైతులు వ్యవసాయ సాగులో లబ్ధి పొందే విధంగా ప్రత్యామ్నాయ, వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, ఉద్యానవన శాఖ అధికారి అనిత, జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్ లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పశువైద్య శాఖ అధికారులు, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని,ఈ నేపథ్యంలో జిల్లాలో చేపట్టవలసిన వ్యవసాయ పనులపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.సాధారణ పంటలు మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటలు, మాల కూరగాయల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. పాడి రైతులు పౌల్ట్రీ, గొర్రెల పెంపకం, చేపల పెంపకం పై దృష్టి సారించాలని తెలిపారు.అధిక ఆదాయాన్ని అందించే ఆయిల్ పామ్, పండ్ల పెంపకంపై ప్రభుత్వం ప్రత్యేక అవకాశాలు కల్పిస్తుందని, వ్యవసాయ అధికారులు ప్రభుత్వ పథకాలను రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో 3 వేల ఎకరాల ఆయిల్ పామ్ తోటల సాగు లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలలో రైతులు లబ్ధి కొరకు రాయితీ, కూలి ధరలు, ఆయిల్ ఫామ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అంశాలపై వివరించారు. 5 ఎకరాల కంటే తక్కువ భూమి విస్తీర్ణం గల రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా లాభ పడేలా వివరించాలని, ప్రతి రోజు 5 నుండి 10 మంది రైతులకు లాభదాయక మార్గాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. పోడు భూములు, అటవీ భూములు, గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల క్రింద వెదురు మొక్కలు నాటడం జరుగుతుందని,సెరికల్చర్, అడవి ప్రాంతాలలో వెదురు చెట్ల పెంపకంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాలానుగుణంగా పంటల సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆధార్ సీడింగ్, ఈ- కె.వై.సి. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతు సమస్యలను తెలుసుకోవాలని,పంటల సాగులో మెళకువలు, పంటలపై అడవి పందుల దాడి నియంత్రణ అంశాలపై రైతులతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై

# సమీక్ష సమావేశం

## - ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**

హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో శనివారం వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను తప్పిదాలకు తావులేకుండా పక్కాగా రూపొందించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 7వ తేదీలోగా పరిష్కరించాలని,పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఫిబ్రవరి 27 న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగే పోలింగ్ ప్రశాంత వాతావరణంలో, పూర్తి పారదర్శకంగా జరిగేలా ఏర్పాట్లు చేసుకోవాలని, ఎన్నికల సిబ్బందిని నియమిస్తూ, వారికి శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని సూచించారు .

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 32 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలతో కూడిన పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో పట్టభద్రులకు సంబంధించి 18 మండలాలలోని 32 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 16417 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.సంబంధిత అధికారులకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై కీలక సూచనలు చేశారుకలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఆర్‌డిఓ.వినోద్‌కుమార్,సంబంధిత అధికారులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు..

---

### ఘనంగా మార్కండేయ

# జయంతి వేడుకలు



**నస్పూర్,ఫిబ్రవరి01,సూర్య మేజర్ న్యూస్**

నస్పూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత దేవాలయంలో పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో జెండా ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు శ్రీరాంభట్ల ఆనంద్ శర్మ, శ్రీరాంభట్ల సాత్విక్ శర్మ, శ్రీరాంభట్ల ఆకాష్ శర్మ, దేవరాజు వెంకటరమణల ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, రుద్ర హెూమం నిర్వహించారు. భక్తుల లలితా సహస్ర నామ పారాయణం, శివ నామ స్మరణతో ఆలయ పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలగాని బొడ్డయ్య, ప్రధాన కార్యదర్శి, వేముల సురేష్, కోశాధికారి చిప్ప రాజబాబు, గౌరవ అధ్యక్షులు మెండె వెంకన్న, మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, దేవాలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి రమేష్, రాష్ట్ర కార్యదర్శి సదానందం, గుండేటి యోగేశ్వర్, గౌరవ అధ్యక్షులు పాడేటి శంకరయ్య, ఆడెపు శంకరయ్య, ఉపాధ్యక్షులు దేవసాని నాగరాజు, కుసుమ శంకర్, రవీందర్, కటకం లక్ష్మణ్, తౌటం మల్లేష్,ఆడేటి రాజయ్య,కార్యవర్గ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

---

# కలెక్టర్ ఆదేశాలతో కదలిన రెవెన్యూ అధికారులు

## - పాఠశాల స్థలంలో జరుగుతున్న పనులను నిలిపివేయించిన తహసిల్దార్

**భీమిని ఫిబ్రవరి 01,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా భీమిని మండలం వడాల ప్రాథమిక పాఠశాల స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారాని శుక్రవారం గ్రామానికి చెందిన యువకులు బెల్లంపల్లి ఆర్డీవో , మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు



లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ విచారణ జరిపి పాఠశాల స్థలం ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో శనివారం తాసిల్దార్ బికార్నాదాస్ ,ఆర్ ఐ వెంకటేశం,రెవెన్యూ సిబ్బంది వడాల గ్రామానికి వెళ్లి పాఠశాల స్థలాన్ని పరిశీలించి,స్థలాన్ని ఆక్రమించిన వారిని హెచ్చరించి పనులను నిలిపివేయాలని ఆదేశించారు.ఆక్రమణకు గురైనట్టు నిర్ధారించడం జరిగిందని, ఇక్కడ ఎలాంటి పనులు జరపవద్దని అన్నారు. పనులను వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు ,పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ చేస్తున్న గుత్తేదారు కలిసి వచ్చి మాట్లాడుకుని తాసిల్దార్ కార్యాలయానికి రావాలని ఆర్ఐ వెంకటేశం సూచించారు.ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని ఆక్రమించడం నేరమవుతుందని ఇకముందు పాఠశాల స్థలాలను ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరించారు.

# బెల్లంపల్లిలో వాహనాల విస్తృత తనిఖీ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దీన్ ఆధ్వర్యంలో విస్తృతమైన వాహనాల తనిఖీలు బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ గద్ద దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి, సంబంధించిన డాక్యుమెంట్స్ వెంట ఉంచుకోవాలి, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదు, సీటు బెల్టు ధరించాలి, ఓవర్ స్పీడ్ వెళ్లకూడదు అంటూ ఎంవీ ఆక్ట్ రూల్స్ రెగ్యులేషన్ గురించి ఈ సందర్భంగా వివరించడం జరిగింది. కావున ప్రతి ఒక్కరు ఎంవీ ఆక్ట్ రూల్స్ పాటించి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలి అని అన్నారు. ఈ తనిఖీలలో తాళ్ల గురజాల ఎస్సై రమేష్ ఎస్ఐ మజారుద్దీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

---

### జిల్లా కలెక్టర్ సీసీని

# విధుల నుంచి తొలగింపు

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ సీసీ ని విధుల నుంచి తొలగించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో ఇటీవలి చోటు చేసుకున్న పరిణామాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ సీసీగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగిని విధుల నుంచి తప్పిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని, విధులకు చెడ్డ పేరు తీసుకువచ్చేలా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి, బాధ్యతగా, క్రమశిక్షణగా నడుచుకోవాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ మార్కండేయ స్వామి జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 01, సూర్య మేజర్ న్యూస్.**

పద్మశాలి కుల దైవం అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మార్కండేయ స్వామి జన్మదిన వేడుకలు రామకృష్ణాపూర్ బీజోన్ లో గల విజయ గణపతి దేవాలయంలో ఉదయం 10 గంటలకు వేద పండితుల చేత స్వామివారి జన్మదిన వేడుకలు అభిషేక పూజాది కార్యక్రమాలు భక్తుల చేత చేయించి ఉత్సాహపరిచి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగినది.



ఎన్నడు లేనివిధంగా దాదాపు వారు 200 మంది పద్మశాలి భక్తుల సమూహంలో మనం సత్యనారాయణ అధ్యక్షతన స్వామి వారి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పూజారి రాజేంద్రశర్మ జరిపే పూజాది కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆడెపు తిరుపతి పుణ్య దంపతులు ఉపాధ్యక్షులు అక్క పెల్లి సమ్మయ్య దంపతులు అదే విధంగా స్టీరింగ్ కమిటీ చైర్మన్ బొద్దుల మల్లేష్ పుణ్య దంపతులు తదితర పుణ్య దంపతులు మహిళలు పెద్దలు చిన్నలు అందరూ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆడెపు కృష్ణ కుమార్ కోశాధికారి వేముల వెంకటేశం స్టీరింగ్ కమిటీ నాయకులు బూర సారంగపాణి , సాంబరి వెంకటస్వామి, ఆడెపు లక్ష్మణ్. వేముల హరిప్రసాద్ జి సంతోష్ వేముల అశోక్ సహాయ కార్యదర్శి రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు వద్నాల శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి పినుమా గట్టయ్య, బండి మల్లేష్, తిరుపతి వనం యాదగిరి మాటేటి శ్రీనివాస్. రాధమ్మ, మరియు మహిళలు, రాంపల్లి రాజయ్య చిదురాల రాజేందర్ పండ్ల సది మెరుగు బాలకృష్ణ వేముల పురుషోత్తం తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## పూర్వ విద్యార్థిచే పదవ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్

**సోన్, ఫిబ్రవరి 1 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని సిద్దులకుంట ఉన్నత పాఠశాలలో చదివి గత సంవత్సరం ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన పూర్వ విద్యార్థి తలారి




చందు తో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉపాధ్యాయులు తెలిపిన విధంగా ఒక ప్రణాళికాబద్ధంగా చదివితే అందరూ ఉత్తీర్ణత సాధించడమే కాకుండా పది జీపీఏ సాధించవచ్చని, తాను కూడా ఒక ప్రణాళిక తోనే పరీక్షలకు సంసిద్ధమయ్యానని తెలిపారు. ఈ 45 రోజులు ప్రతిరోజు ప్రత్యేక తరగతు లకు హాజరవుతూ, స్లిప్ టెస్ట్ లు, ప్రాక్టీస్ టెస్టులు కచ్చితంగా రాస్తూ, రైటింగ్ ప్రాక్టీస్, బొమ్మలు వేయడం, మ్యాప్ పాయింటింగ్ పై ఫోకస్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కార గ్రహీతకు అభినందనలు

**సోన్, ఫిబ్రవరి 1 సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకరయ్య ఉత్తమ సేవలకు గాను ఘనతంత్ర దినోత్సవం రోజు కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నందుకు సోన్ మండల ప్రజాప్రతినిధులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, అంకం శ్రీనివాస్, అధికారులు దేవిదాస్, ఉమామహేశ్వర్ లు పాల్గొన్నారు.



## పరస్పర సహకారంతో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

### - ఏరియాలో 91 శాతం బొగ్గు ఉత్పత్తి
### - సింగరేణి ఏరియా జిఎం దేవేందర్

**మందమర్రి, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్.**



కార్మికులు, అధికారులు సమిష్టిగా కృషి చేసి, పరస్పర సహకారంతో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించి ఏరియాను ప్రగతి పథంలో నడిపించేలా కృషి చేయాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ కోరారు. శనివారం ఏరియాలోని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను వివరించారు. ఏరియాకు యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యానికి జనవరి మాసానికి గాను భూగర్భ, ఉపరితల బొగ్గు గనుల్లో సరాసరి 91 శాతం బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని ఏరియా జీఎం జి దేవేందర్ తెలిపారు. గత డిసెంబర్ నెల తో పోలిస్తే 14,327 టన్నులు అధికముగా సాధించడం జరిగిందనీ అన్నారు. ఈ నెలలో కేకే 5 గని 116 శాతం, ఆర్కే ఓసిపిలో 299, కాసిపేట 64, కాసిపేట-2 69, శాంతిఖని 45, కేకే ఓసిపి గనులు 57 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించాయనీ తెలిపారు. ఏరియాలో 2.49 లక్షల టన్నులు బొగ్గును, 56 రేకులు రవాణా చేయడం జరిగిందని, గత డిసెంబర్ నెల కన్నా 7 రేకులు అందనంగా బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఏరియాలోని కేకే-5, ఆర్కే ఓసిపి లలో నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించి 100 శాతం పైన బొగ్గు ఉత్పత్తి సాధించిన కార్మికులను, అధికారులను అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ గని కార్మికులు, అధికారులు, పర్యవేక్షణ అధికారులు సమిష్టిగా కృషి చేసి రాబోయే మాసాల్లో లక్ష్యానికి అనుగుణంగా రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని ఏరియా లక్ష్యాన్ని అధిగమిస్తామని అన్నారు.

### ప్రభుత్వ పాఠశాలకు

## విద్యా వాలంటీర్ ను అందించిన గ్రామస్తుడు

**లోకేశ్వరం,ఫిబ్రవరి 1,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం బిలోలి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,విద్యావేత్త బిలోలి తిమ్మాపురం రాజశేఖర్‌రావు తన



గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను గమనించి తనవంతుగా ఒక విద్య వాలంటరీ ఇవ్వడం జరిగింది (2024 -25 సంవత్సరానికి ) ఈ సందర్భంగా రాజశేఖర్ ను ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవేందర్ రెడ్డి,ఉపాధ్యాయులు ధనుంజయ,వెంకటరమణ,గ్రామస్తులు సన్మానించడం జరిగింది.

## అనాధ శవానికి దహన సంస్కారాలు

**సోన్, ఫిబ్రవరి 1 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రానికి చెందిన అనాధగా ఉన్న వ్యక్తి పుట్టి కంచెట్టి శనివారం మృతి చెందడం జరిగింది. అనాథ శవాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, గ్రామస్తులతో కలిసి అంత్య క్రియలు నిర్వహించారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో గోదావరి నది ఒడ్డుకు తీసుకువెళ్లారు. అనంతరం స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం అనాథ శవాలకు కేటాయించే రూ.పది వేల తో దహన సంస్కారాలు నిర్వహించినట్లు తెలిపారు. పలువురు గ్రామస్తులు పంచాయతీ సెక్రెటరీని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**లక్ష్మణ చందా, ఫిబ్రవరి1,సూర్య మేజర్ న్యూస్.**

లక్ష్మణ చందా మండల కేంద్రంలో శనివారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు



నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, తాజా మాజీ జడ్.పి.టీ.సి. ఓస రాజేశ్వర్,మాజీ సర్పంచ్ బి. నారాయణ, మాజీ ఎం.పి.టీ.సి. ఒస రాజు, నాగేష్, బద్దం మోహన్, ఎర్రన్న, యం. గణేష్,జె.రాజు,నీలి గంగన్న పద్మశాలి సంఘ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్‌లో....**

శివ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అటవీ శాఖ చెక్ పోస్ట్ సమీపంలోని నదీతీరం శివ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. పలువురు దంపతులు హోమం నిర్వహించారు. ఆలయం నుండి పట్టణ ప్రధాన వీధుల గుండా శోభయాత్ర చేపట్టారు. ఈ



సందర్భంగా మహిళలు కోలాటం ఆడారు. ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు.మార్కండేయ జయంతి సందర్భంగా చేపట్టిన శోభాయాత్రతో జిల్లా కేంద్రంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్లా ఆంజనేయులు పట్టణ అధ్యక్షుడు అనుమాండ్ల శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి అల్లె శ్రీకాంత్,సంఘం నాయకులు లింగయ్య ,బొద్దున చందు,గుండ శంకర్, మోహన్, అజయ్,అంజయ్య, ధర్మయ్య,రమేష్,ప్రణయ్,మోహన్,ప్రకాష్,మహేష్, మధుకర్ ,భద్రయ్య, శైలేందర్,మహేష్ ప్రకాష్,రవి,సునీత,రేవతి,జయ,సుజాత, క్రాంతి, కీర్తి,రేణుక, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**నిర్మల్‌లో....**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్ కాలనీ యందు పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు సుధాకర్ ప్రధాన కార్యదర్శి జల్లా రాజేశ్వర్ ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి నిర్వహించినది. ఇందులో భాగంగా



పెద్దలు గోగుర్ల గంగన్న, చిప్ప మల్లేశం, జల్లా గంగాధర్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుర్రం నరసయ్య, చిప్ప గంగయ్య, బూర ఉమాశంకర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## చిన్ననాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువు మరణాన్ని జీర్ణించుకోలేని శిష్యబృందం

**నిర్మల్ జనవరి 31, సూర్య మేజర్ న్యూస్**

కోటి జన్మలెత్తినాకాని గురువు ఋణం తీర్చుకోలేనిది గురు బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమః.శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ ఆచార్యులునాగులపల్లి సుదర్శన్‌రావు 1 జనవరి 2025 బుధవారం స్వర్గస్తులైనారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని 98-99 బ్యాచ్ శిష్యులు, సహాయ వెల్ఫేర్ సొసైటీ,శ్రీవాణీ మేడం తదితరులు కలిసి గురువు ఇంటివద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,నివాళు లు అర్పించడం జరిగింది.



## బెల్లంపల్లి మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్‌కు సత్కారం
### - కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా సత్కారం



బెల్లంపల్లి, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్:

బెల్లంపల్లి పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ కు బిఆర్ఎస్ పార్టీ తరఫున కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ గా పదవీకాలం ముగియడంతో ఐదు సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ తరఫున సేవలందించినందుకు గాను శాలువాతో సత్కరించి ప్రజల తరఫున ప్రభుత్వంపై పోరాడాలని సూచించడం జరిగింది.

## కోట్టాల పోచమ్మ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్

బోథ్, ఫిబ్రవరి 1,సూర్య మేజర్ న్యూస్

బోథ్ మండల కేంద్రంలో కొట్టాల పోచమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు.




ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠపాన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ ఎఎంసి చైర్మన్ రుక్మన్ సింగ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కడెం, ఫిబ్రవరి 1,సూర్య మేజర్ న్యూస్ :

యాక్సెంచర్,ఈడిఐఐ ఆధ్వర్యంలో శనివారం లింగాపూర్ గ్రామంలో గ్రీన్ లీఫ్ ప్లేట్ దుకాణాన్ని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ షాప్‌ను ఇనాగ్రేషన్



చేయడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది చాలా మంచి ఉపాధి అవకాశమని పకృతిని హాని చేసే ప్లాస్టిక్ నిషేధించి,మోదుగ ఆకుల ద్వారా తయారు చేసే విస్తరాకులు ఆరోగ్యానికి మంచివని అన్నారు. అలాగే వినూత్న ఆలోచన ద్వారా ముందుకెళ్తున్న మహిళలకు అభినందించారు. ఈ వ్యాపారం ద్వారా వీరు అభివృద్ధి సాధించి మహిళలందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు ఆకుల లచ్చన్న , సురేష్,మహిళలు,ఈడిఐఐ మాస్టర్ ట్రైనర్ రవి,దేవేందర్ పాల్గొన్నారు.

## చింతపల్లిలో చిరుత సంచారం

తిర్యాణి ఫిబ్రవరి1సూర్య మేజర్ న్యూస్

మండలంలోని చింతపల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో శనివారం చిరుతపులి గ్రామస్తులు తెలిపారు... గ్రామస్తులు అటవీ ప్రాంతం వెళ్లిన సందర్భంగా చెట్టు ఎక్కి ఉన్న చిరుతపులిని గుర్తించి వీడియోలను తీశారు. ఈ విషయంపై ఎఫ్ఆర్ఓ శ్రీనివాసు వివరణ కోరగా చిరుత సంచారంపై పంపించి కాలి ముద్రలు సేకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



### జన్నారం ఇన్చార్జి ఎంపీడీవోగా
## ఉమర్ షరీఫ్ బాధ్యతల స్వీకరణ

జన్నారం, ఫిబ్రవరి 01, సూర్య మేజర్ న్యూస్ :



జన్నారం ఇన్చార్జి మండల అభివృద్ధి అధికారిగా ఉమర్ షరీఫ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం పాటు రెగ్యులర్ మండల అభివృద్ధి అధికారిగా పనిచేసిన దాగూర్ శశికళ జనవరి 31న పదవీ విరమణ పొందడంతో రెగ్యులర్ ఎంపీవోగా పనిచేస్తున్న ఉమర్ షరీఫ్ ను ఇన్చార్జి ఎంపిడివో గ నియమిస్తూ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమర్ షరీఫ్ రెగ్యులర్ ఎంపిఓగా జన్నారంకు నియమించగా జిల్లా కలెక్టర్ హాజీపూర్ ఇన్చార్జి ఎంపిఓ గా బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఎట్టకేలకు ఉమర్ షరీఫ్ ఇన్చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడంతో మండల కార్యదర్శులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమర్ షరీఫ్ మాట్లాడుతూ ఇంతకాలం పాటు శశికళకు ఏ రకంగా సహకరించారో అదే రీతిలో తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిల సంఘం అధ్యక్షులు లకావత్ శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీవో రవీందర్, పునకల్ కార్యదర్శి రేగొండి రాహుల్, సరిత, సల్వాజి సంతోష్, విశ్వ, కళ్యాణి, కరుణ, చంద్రమౌళి, జంగు,మధు,సాగర్,గోపీచంద్, లావణ్య, వరలక్ష్మి, లత, కళ్యాణి, రాజన్న తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ నివారణపై పాఠశాల విద్యార్థుల ర్యాలీ

వాంకిడి ఫిబ్రవరి 1,సూర్య మేజర్ న్యూస్

నేషనల్ గ్రీన్ కోర్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నివారణపై మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులు శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు, పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేస్తూ మండల కేంద్రంలో పర్యాటించారు. అనంతరం ఈ అంశంపై విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నటరాజ్, ఉపాధ్యాయులు నాగరాజు, సంతోష్ కుమార్, వెంకట్రావ్, రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రికల్ బ్యాటరీల చోరీ కేసును 3 గంటల్లో ఛేదించిన ఆర్పీఎఫ్ పోలీసులు.
### - ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ - 1 లక్ష విలువైన 55 బ్యాటరీలు స్వాధీనం, మినీ వ్యాన్ సీజ్

బెల్లంపల్లి, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్:

ఆసిఫాబాద్ జిల్లాలోని మూసివేసిన రేపల్లె వాడ రైల్వే స్టేషన్ పరిసరాల్లో గల రైల్వే ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ నుంచి 55 ఎలక్ట్రికల్ బ్యాకప్ బ్యాటరీలు దొంగతనం జరిగిన కేసును తక్కువ సమయంలోనే ఛేదించామని రామగుండం ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ బుర్ర సురేష్ గౌడ్ తెలిపారు. బెల్లంపల్లి ఆర్పీఎఫ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సదరు ఇన్ స్పెక్టర్ వివరాలు వెల్లడించారు. ఈ ఘటన జనవరి 31న మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని రేచిని రోడ్– ఆసిఫాబాద్ రోడ్ స్టేషన్ల మధ్య ఉన్న రేపల్లె వాడ రైల్వే స్టేషన్ పరిసరాల్లో చోటు చేసుకుందన్నారు. సమాచారం అందుకున్న వెంటనే బెల్లంపల్లి ఆర్పీఎఫ్ ఎస్సై డి. నరేందర్, రామగుండం ఎస్సై క్రాంతి కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఐలయ్యల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేసును కేవలం మూడుగంటల్లోనే ఛేదించి పాల్పడ్డ దొంగలను గుర్తించి అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. నిందితులైనా తాండూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మోటం శ్రీను, తిరుపతి మహేష్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. కాగా వారి వద్ద నుంచి రూ. 1 లక్ష విలువైన 55 బ్యాటరీలు, ఈ ఘటనలో ఉపయోగించిన ఓమ్ని వ్యాన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. ఈ కేసును తక్కువ సమయంలోనే ఛేదించడంలో భాగస్వామ్యమైన ఆర్పీఎఫ్ పోలీసులను ఆయన అభినందించారు. రైల్వే ఆస్తిని కాపాడేందుకు, ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి మరింత కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.



## గుడి పెట్, బుగ్గ దేవాలయాలకు సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు విశ్వప్రసాద్

తిర్యానీ ఫిబ్రవరి 1 సూర్య మేజర్ న్యూస్

రానున్న శివరాత్రి ని దృష్టిలో ఉంచుకొని అత్యధికంగా భక్తులు పాల్గొనే ప్రాంతంగా ప్రసిద్ధిగాంచిన సింగరేణి నిర్వాసిత ప్రాంతమైన తిర్యాని మండలంలో గుడిపేట్, బుగ్గ, మోయింద, అలాంటి ఆధ్యాత్మిక ప్రాంతాల్లో సింగరేణి ద్వారా సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనిల్ గౌడ్, లు జిఎం శ్రీనివాస్ ను కలసి వినతి పత్రాన్ని సమర్పించారు దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. ఏర్పాటు దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కలిగించాలి బి ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య

నస్పూర్, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్:

సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులకు, కోల్ ఇండియా మాదిరిగా, సామాజిక ఉద్యోగ భద్రత కలిగించాలని, హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, శనివారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్, శ్రీరాంపూర్ ఏరియా కార్యాలయంలో జరిగిన సమావేశంలో బి ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులై, కాంట్రాక్ట్ కార్మికులు బి ఎం ఎస్ లో చేరారని, వారి సాధనకు మా వంతు కృషిగా అహర్నిశలు శ్రమిస్తామని, యూనియన్ లో చేరిన సెక్యూరిటీ విభాగం శ్రీరాంపూర్ వారికి, కండువాలతో ఆహ్వానించామని అన్నారు.బి ఎం ఎస్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ డిపార్ట్మెంట్ విభాగము కన్వీనర్ గా కలవేని స్వామి, కో కన్వీనర్ గా నీరటి సురేష్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా ఉపాధ్యక్షులు, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్, నాయకులు మోతే ఓదెలు, బుర్ర అరుణ్ గౌడ్, అడిగోప్పుల రాజ్ కుమార్, మిట్టపల్లి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం.. యువకుడికి గాయాలు

జైనూర్ ఫిబ్రవరి 1 మేజర్ సూర్య న్యూస్

జైనూర్ మండలంలోని జమ్ని గ్రామ సమీపంలో శనివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనం– ఆర్టీసీ బస్సు ఢీకొన్నాయి. దీంతో బైక్పై ఉన్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. జైనూర్ మండలం లెండిగూడ గ్రామానికి చెందిన సిడం జైతు ద్విచక్ర వాహనంపై కెరమెరి వైపు వెళుండగా ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడని స్థానికులు తెలిపారు. యువకుడిని జైనూర్ ఆసుపత్రికి తరలించారు.

## 108 లో ప్రసవం..

వాంకిడి ఫిబ్రవరి 1సూర్య మేజర్ న్యూస్

వాంకిడి మండలంలోని లెండిగూడ గ్రామానికి చెందిన జి. సోని 108 వాహనంలో ప్రసవించినట్లు ఈఎంటి ఎనగంటి ప్రవీణ్, పైలెట్ విలాస్ తెలిపారు. శుక్రవారం రాత్రి గర్భావతిగా ఉన్న సోనికి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సోనీని వాంకిడి ప్రభుత్వాసుపత్రికి తరలించే క్రమంలో నోప్పులు ఎక్కువ కావడంతో మార్గమధ్యలో అంబులెన్సు నిలిపి డెలివరీ నిర్వహించగా ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నారని. వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు సిబ్బంది తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

సోన్,ఫిబ్రవరి 01,సూర్య మేజర్ న్యూస్

సోన్ మండలంలోని సిద్దులకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అల్పాహారము స్నాక్స్(అనియన్ పకోడా)పంపిణీ చేయడం జరిగింది.ఫిబ్రవరి 1వ తేదీ నుండి మార్చి 20వ తారీకు వరకు ఈ సదుపాయం కల్పించాలని ప్రభుత్వం ఆదేశించింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. హరీష్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంలో మార్కండేయ జయంతి

నిర్మల్ ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్

పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మార్కండేయ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, రావుల రామ్నాథ్ ఆడేపు సుధాకర్, అల్లం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

